స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్ రైతు




సంపుటి : 78 సంచిక 30 27-7-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

అసెంబ్లీలో ముఖ్యమంత్రి భాషకు...

# ఉలిక్కిపడిన ఢిల్లీ!

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డికి ఢిల్లీలో వున్న పలుకుబడి గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సోనియా గాంధీ నుంచి ఎఐసిసి ఆఫీసు దఫేదారు వరకు, ఆయన రాక కోసం ఎదురు చూస్తూ వుంటారన్నది వాస్తవం. ఆయన మీద ఎవరు వచ్చి ఎంత తీవ్రమైన ఆరోపణ చేసినా పట్టించుకోకపోవడం వారి తత్వం. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దిగ్విజయ్ సింగ్ అయితే ఇక చెప్పనే అవసరం లేదు. వైఎస్‌కు బంట్రోతు వలె నడుచుకుంటూ వుంటారాయన. వైఎస్ చేసే తప్పులన్నిటినీ సమర్థించడం ఆయన డ్యూటీలలో ఒక భాగం. రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడుపుతున్నాడని, రేపటి ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపించగల సత్తా ఆయనొక్కడికే వుందని విశ్వసించడం వల్లనే ఢిల్లీ పెద్దలు ఆయనకు విలువ, గౌరవం ఇస్తున్నారని ఒక అభిప్రాయం. నెల నెలా కట్టే కప్పాల వల్లనే వారాయనకు దాసాను దాసులయ్యారని గిట్టని వారు చెప్తుంటారు. కారణం ఏదైనా కానీ వైఎస్ వ్యవహారాలలో వేలు పెట్టకపోవడం ఢిల్లీ వాసుల లక్షణం.

ఈ వైఖరిలో ఒక్కసారిగా మార్పు వచ్చిన సూచనలు కన్పిస్తున్నాయి ఇప్పుడు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పట్ల

తొరవ 14వ పేజీలో

**ఈ ఉదంతం ఢిల్లీలో వైఎస్‌కు కొంత మేర ఇబ్బందికర పరిస్థితిని తెచ్చి పెట్టింది**

## రోశయ్య మౌనంతో చేటు

ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రి కొణిజేటి రోశయ్య మౌన వ్రతం పాటించారు. ఇటీవలనే గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకున్న ఆయన్ను డాక్టర్లు గట్టిగా మాట్లాడడం, ఆవేశపడడం మానుకోమని సలహా ఇచ్చారట. దానితో ఆయన సభలో మౌనంగా వుండి పోతున్నాడు. ఆయన నోరు విప్పకుంటే తమకెన్ని ఇబ్బందులో ఈ సమావేశాలలో అనుభవపూర్వకంగా తెలిసి వస్తున్నది కాంగ్రెస్‌వాదులకు. ప్రతిపక్షంతో గడ్డు పరిస్థితులు వచ్చినపుడు, తాను ఏ మాత్రం ఆవేశపడకుండా, సమస్యను దాటవేస్తూ మాట్లాడడంలో రోశయ్య నేర్పరితనం అంతా ఇంతా కాదు. ఎన్నో పర్యాయాలు తన వాక్చాతుర్యంతో ప్రతిపక్షం నోరుమూత వేయించి, ప్రభుత్వాన్ని గట్టెకించారాయన. ఆ స్థానం భర్తీ చేయడానికి తగిన మనిషి దొర

తొరవ 14వ పేజీలో

## స్పీకర్‌ను చూస్తే జాలి

శాసనసభలో కాంగ్రెస్, తెలుగు దేశం నేతల మధ్య రోజు రోజుకు పెరిగి పోతున్న ఆవేశకావేశాలు, కోపతాపాలు స్పీకర్ సురేష్‌రెడ్డిని ఇరకాటంలో పెడుతున్నాయి. రాజశేఖరరెడ్డి, చంద్రబాబులు రాజకీయ ప్రత్యర్థుల వలె కాక, ఆగర్భ శత్రువులుగా వ్యవహరిస్తున్నారు. దానితో ఆ రెండు పార్టీల మధ్య ప్రతి రోజు ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్నది. చొక్కాలు చించుకుని కలబడలేదనే కానీ, బీహార్, ఒరిస్సా అసెంబ్లీలకు ఏ మాత్రం తీసి పోవడం లేదు మన సభ. కొందరు సభ్యులు సభా మర్యాదలు మర్చిపోయి, వీధి రౌడీలను తలపించే మాటలు మాట్లాడుతున్నారు. ఈ ఛండాలపు వాతావరణంలో సభను నిర్వహించడం కంటే శిక్ష మరొకటి వుండదు. అంత ఓర్పు మనుషులకు వుండదు కదా? అందువల్లనే స్పీకర్‌ను

తొరవ 14వ పేజీలో

*Invest in a hot property on the occasion of the "Tholi Ekadasi"*

తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలతో...

తేది 25.07.2007 బుధవారం శుభారంభమైనది

నెల్లూరులో మెగా టౌన్ షిప్

(నారాయణ మెడికల్ కాలేజి ఎదుర్గుగా)




శ్రీ ఆనం విజయకుమార్‌రెడ్డిగారి

Vijaya Gardens

... an Integrated Town Ship

DTCP APPROVED LAYOUT

Developed by
SHREE BALAJEE REALTY
16/3-512, Rammurthy Nagar, NELLORE.
Ph : 0861-2333753. Cell : 9848170072

Promoted by
SRI LAKSHMI SRINIVASA CONSTRUCTIONS
1st Floor, Hotel Abhiram, Achari Street, Nellore.
Ph : 0861-6526777, 6532777. Cell : 9866079169.

Head Office : Plot No.7 (Cine Artist Ali res.),
Arora Colony, Banjara Hills, Hyderabad.
Ph : 040-64544844. Cell : 9885793272.
www.slsprojects.net

For More Details Contat : 9849053994

# నిరసనల్లో నెల్లూరు నేతల తీరే వేరు!

పూరికో బుద్ధి... జిహ్వకో రుచని పెద్ద లిప్పుడే చెప్పారు. ఈ వారం నెల్లూరు నగరంలో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ పార్టీలు; విద్యార్థి సంఘాలైన ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎబివిపికి చెందిన కార్యకర్తలు చేసిన ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు మామూలు ధోరణికి భిన్నంగా జరిగి జనాన్ని ఆకర్షించాయి.


గులాబి పూలు చేతబట్టి నిరసన తెలియజేస్తున్న తెలుగు నేతలు.

డిగ్రీ కాలేజీల్లో దీర్ఘకాలికంగా వున్న సమస్యలపై అధికారులు అసలు స్పందించడమే లేదంటూ ఎబివిపి కార్యకర్తలు నగరంలో ప్రదర్శనలు చేసి వినతి పత్రాన్ని వీధిలో నిలచి వుండిన 'ఎద్దు' నోట్లో ఫలహారంగా పెట్టారు. సమస్యలు.... సమస్యలేగా ఎద్దు కూడా ఆ వినతి పత్రాన్ని అతి కష్టం మీద తిన లేక తినింది.

22వ తేది వీఆర్‌సీ సెంటర్‌కు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్కూలు పిల్లలను వెంటేసుకొని రావడాన్ని చూసి జనం విస్తుపోయారు. కార్పొరేషన్ పాఠశాలల్లో పంపిణీ చేయాల్సిన పౌష్ఠికాహారం నెల్లూరు ఎమ్మెల్యే ప్రియసఖి అనుచరుడు మాయం చేసి రొయ్యలకు ఆహారంగా అమ్ముకొన్నాడని నిరసిస్తూ... పిల్లలతో కలసి రాస్తారోకో చేశారాయన. పనిలో పనిగా తాను నిజాయితీ వ్యాపారాలు చేసుకొంటుంటే వివేకానందరెడ్డి అదే పనిగా విమర్శిస్తున్నాడని తనకు 'గిల్లుడు' అలవాటని ఆక్షేపిస్తున్నాడని; కాని వీఆర్ కాలేజిలో రకరకాల నిధులు, వేణుగోపాలస్వామి దేవస్థానం, కాలేజి, కార్పొరేషన్‌లలోని నిధులు వివేకానే గిల్లుకొని రంగు రంగుల కార్లు వేసుకొని తిరుగుతున్నాడని ఆక్షేపించారు.

నగరంలోని పేదలకు తక్షణం భూ పంపిణీ చేయాలని గాంధీబొమ్మ వద్ద 23వ తేది ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించిన వామపక్ష నేతలు ప్రదర్శనగా ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. సిపిఎం సీనియర్ నాయకుడు జక్కా వెంకయ్య, ఎర్ర కండువాను రాజుల తలపాగాలా చుట్టుకొని వుండడం చూపరులను ఆకర్షించింది. తనను పరామర్శించను ఇక్కడికి వచ్చిన తెలుగుదేశం జిల్లా నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మెడలోనూ జక్కా వెంకయ్య ఎర్ర శాలువా వేయగా ఆయన దాన్ని స్టేజిపై తీయలేక నవ్వుకొంటూ... నలుపు కొంటూ కూర్చొన్నారు.

తమ పార్టీ నేతల దీక్షలకు సంఘీభావం తెలుపుతూ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నేతలు 24వ తేది నగరంలో అర్ధ నగ్న ప్రదర్శన చేసి అందరినీ ఆకర్షించారు. గాంధీబొమ్మ, ట్రంకురోడ్డు, వీఆర్‌సి, మద్రాస్ బస్టాండ్ మీదుగా తిరిగి గాంధీబొమ్మ వరకు వీరి అర్ధనగ్న ప్రదర్శన కొనసాగింది. నిరాహార దీక్షలు చేస్తున్న వామపక్ష నేతలను నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నేతలు పరామర్శించడంతో ఆరోగ్యం బాగోలేక పోయినా జక్కా వెంకయ్య ఓపిక చేసుకొని మాట్లాడుతూ కనిపించారు. నగరంలో ఇళ్ల



చెవులు మూసుకొని ప్రదర్శన చేస్తున్న శీనయ్య బృందం.

లేని పేదలను డివిజన్ల వారీగా గుర్తించి జాబితా విడుదల చేస్తామన్న కలెక్టర్ రవిచంద్ర మాట తప్పారని 'పెద్దాయన' విమర్శించారు.

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి అసెంబ్లీలో తమ పార్టీ నేత చంద్రబాబు నాయుడి తల్లిని దూషించారని ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో 24వ తేది కలెక్టరేటు ఎదుట బైఠాయించారు. ముఖ్యమంత్రి బుద్ధి మారాలంటూ హిందూ పూజారి వేద స్తోత్రాలు, ముస్లిం వస్తాద్ దేత దువా, క్రైస్తవ ఫాదర్ చేత ప్రత్యేక ప్రార్థనలు చేయిం

తరువాయి 14వ పేజీలో


# తిరుగులేని ఎసి డెల్కో బ్యాటరీలు







ఏ వాహనం నడవాలన్నా ఇంజిన్ ఎంత ముఖ్యమో, బ్యాటరీలు అంత కంటే ప్రధానమైనవే. బ్యాటరీలు వాహనాల కదలికలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఎన్నోరకాల కంపెనీలు వివిధ రకాల పేర్లతో బ్యాటరీలను తయారు చేసి మార్కెట్ చేస్తున్నాయి. వీటిలో అత్యున్నతమైన బ్యాటరీలను అందిస్తోంది ఎసి డెల్కో కంపెనీ. ప్రపంచంలోనే పేరొందిన ప్రతిష్ఠాత్మకమైన వాహనాలన్నింటికి పూర్తి శక్తి గల బ్యాటరీలను అందిస్తున్న కంపెనీ ఎసి డెల్కో ఈ బ్యాటరీలకు ఎలాంటి నిర్వహణ ఖర్చు లేకపోవడం, దేశంలోని అన్ని వాహనాలకు సరిపోవడం ఎసి డెల్కో బ్యాటరీల ప్రత్యేకత. ఎలాంటి మరమ్మత్తులు వుండక పోవడం చెప్పుకోదగ్గ అంశం. బిఎండబ్ల్యు నుంచి బ్యూక్, మిత్సుబిషి నుంచి టయోటా వాహనాల వరకు, ఫోర్డ్ నుంచి మెర్సిడెస్, చెవర్‌లట్, కాడిలాక్ వాహనాలన్నింటికి ఎసి డెల్కో బ్యాటరీలనే వినియోగిస్తున్నారు. వాహనాన్ని స్టార్ట్ చేసిన




వెంటనే కదిలించే శక్తి కలిగి వుండడంతో పాటు పూర్తి కాలం పనిచేసే సామర్థ్యత కలిగి వుండడం ఈ బ్యాటరీల ప్రత్యేకత. ఆటో ఎల్కక్ట్రికల్ వ్యవస్థ దెబ్బతినకుండా పూర్తిగా సంరక్షించడం జరుగుతుంది. దేశ భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా తేలికగా వుండడంతో పాటు దృఢమైన నిర్మాణం కలిగి వున్నాయి ఎసి డెల్కో బ్యాటరీలు. ఈ బ్యాటరీల్లో రసాయనిక ద్రవ వినియోగ శాతం తక్కువగా వుండడంతో పాటు దీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేసే టెక్నాలజీతో రూపొందించబడినది. అంతర్జాతీయ ప్రమాణాలతో, ఉత్తమ సాంకేతిక విలువలతో తయారైన ఈ బ్యాటరీలను దేశంలోని చెవర్లెట్ కంపెనీ వినియోగించడం విశేషం. బ్యాటరీల అమ్మకాల్లో ఇరవై సంవత్సరాలుగా అనుభవం గల ఎస్ఎస్ బ్యాటరీస్ నిర్వాహకుడు శ్రీధర్ ఎసి డెల్కో బ్యాటరీలకు జిల్లా ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్‌గా వ్యవహరిస్తూ బ్యాటరీల అమ్మకాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. నెల్లూరు కొండాయపాళెం గేటు వద్ద, ఆత్మకూరు, గూడూరు, సూళ్లూరుపేటల్లోనూ వీరికి బ్రాంచీలున్నాయి. అద్భుతంగా పని చేసే ఎసి డెల్కో బ్యాటరీలు కావాలనుకొనేవారు ఆటోనగర్‌లోని ఎస్ఎస్ బ్యాటరీ షాపును సందర్శించవచ్చు.





# శ్రద్ధాంజలి

మా ఇంటి జ్యోతి, నిరంతరం మా హృదయాంతరాలలో వెలిగే ధృవతార
మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో మమ్మల్ని తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు
మా తండ్రి **కీ॥శే॥ మాగుంట రాఘవరెడ్డి** గారు.
ఆ మహనీయుని **30వ వర్ధంతి** సందర్భంగా
తేది : 1-8-2007 బుధవారం నెల్లూరు రంగనాయకులపేటలోని
శ్రీ రాఘవ కళ్యాణ మండపం నందు పేదలకు **అన్నదానం** జరుపబడును.
వారి పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలి.

మాగుంట సుధాకర్‌రెడ్డి
మాగుంట శ్రీనివాసులురెడ్డి, M.P.,

మనుమడు :
మాగుంట విజయారెడ్డి

### నిరంతర పరిశోధకుడు, సాహిత్య యాత్రికుడు

# డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు!

మొన్న జులై ఎనిమిదిన పండిత పరిశోధకుడు, కథా - నవలా రచయిత, బహు గ్రంథకర్త డాక్టర్ అక్కిరాజు రమాపతిరావుకు డెబ్బది వసంతాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆత్మీయులు హైదరాబాదులో అభినందన సభ జరిపారు. కళాశాల విద్యార్థిగా ప్రారంభమైన రచనా వ్యాసంగం ఆయన ఈనాటికీ నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. రమాపతిరావుకూ 'జమీన్ రైతు'కూ నెల్లూరుకూ ఒక సాహితీ బాంధవ్యం వుంది. నెల్లూరీయుడు, స్వీయ చరిత్రను రచించిన తొలి తెలుగువాడు అయిన వెన్నెలగంటి సుబ్బారావు ఆత్మకథను "వెన్నెలగంటి సుబ్బారావు జీవన యాత్రా చరిత్ర" పేరుతో రమాపతిరావు ఇంగ్లీషు నుంచి తెలుగులోకి అనువదించగా, 1975లో 'జమీన్‌రైతు' ధారావాహికంగా ప్రకటించింది.

డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు పిహెచ్‌డి సిద్ధాంత వ్యాసం "కందుకూరి వీరేశలింగం - సమగ్ర పరిశీలన" గొప్ప రెఫరెన్సు గ్రంథంగా ఈనాటికీ పరిశోధకులకు ఉపయోగపడుతూంది. ఈయన సంపాదకత్వంలో విశాలాంధ్ర ప్రచురణ సంస్థ వీరేశలింగం గ్రంథావళి పేరుతో వీరేశలింగం రచనలను పునర్ముద్రించింది. రెండు దశాబ్దాల కిందట కొందరు పెద్ద మనుషులు పనిగట్టుకొని వీరేశలింగంపై లేనిపోని అభాండాలు వేసినప్పుడు, ఆ మహనీయుని చరిత్రకు కళంకాన్ని ఆపాదించడానికి ప్రయ



త్నించి నప్పుడు, "యుగకర్త వీరేశలింగంపై నీలాపనిందలు", "వీరేశలింగంపై అప నిందలు - అపవాదాలు" పేర్లతో రెండు పుస్తకాలు ప్రచురించి ఆ అపనిందనలను సమర్థవంతంగా తిప్పికొట్టినదీ రమాపతిరావే.

తన రచనల ద్వారా ఆధునిక ఆంధ్రదేశ చరిత్రకు ఆధారాలనీ పేర్కొనదగిన ప్రతిభామూర్తులు, తెలుగు వెలుగుల జీవిత రేఖలను, స్వీయ చరిత్రలను రమాపతిరావు పరిచయం చేశారు. ఈనాడు ఆంధ్రదేశంలో జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రల ప్రక్రియ మీద ఒక 'అథారిటీ'గా రమాపతిరావు నిలిచిపోయారు. కొమర్రాజు లక్ష్మణరావు, మాడపాటి పార్వతీశ్వర శాస్త్రి మొదలైన అనేకానేకుల చరిత్రలను ఈ తరం పాఠకులకు ఆయన పరిచయం చేశారు. తిరుమల రామచంద్ర స్వీయచరిత్ర "హంపీ నుండి హరప్పాదాకా" రమాపతిరావు చొరవ వల్లే, ఆయన సంపాదకత్వంలో వెలుగు చూసింది. ఇంత అద్భుతమైన పుస్తకాన్ని అందుబాటులోకి తెచ్చిన ఆయనకు తెలుగుజాతి ఎంతో రుణపడి వుంటుంది.

తెలుగు అకాడమీలో డాక్టర్ రమాపతిరావు ఇరవై నాలుగేళ్లు పని చేసి డెప్యూటీ డైరెక్టరుగా పదవీ విరమణ చేశారు. ఆయన సంపాదకత్వంలో మాండలిక పదకోశం, గ్రాంథిక వ్యవహార శైలి వాద సూచిక మొదలైన ప్రామాణిక గ్రంథాలు తయారయ్యాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు మహా భారత సంశోధిత ప్రాజెక్టులో, సాహిత్య అకాడమీ శ్రీ భాగవత పాఠ పరిశోధన ప్రాజెక్టులో ఆయన పాల్గొన్నారు. ఢిల్లీ నేషనల్ బుక్ ట్రస్టుకు తెలుగు పుస్తక ప్రచురణలో సలహాదారుగా వ్యవహరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ, రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారాల కమిటీలో చాలాకాలం సభ్యులుగా కొనసాగారు. బిర్లా ఫౌండేషన్ ఏటేటా అందించే 'సరస్వతీ సమ్మాన్' బహుమతుల కమిటీలోను ఆయన సభ్యులు.

**రెండు దశాబ్దాల కిందట కొందరు పెద్ద మనుషులు పనిగట్టుకొని వీరేశలింగంపై లేనిపోని అభాండాలు వేసినప్పుడు, ఆ మహనీయుని చరిత్రకు కళంకాన్ని ఆపాదించడానికి ప్రయత్నించినప్పుడు "యుగకర్త వీరేశలింగంపై అపనిందలు - అపవాదాలు" పేర్లతో రెండు పుస్తకాలు ప్రచురించి రమాపతిరావు వాటిని తిప్పికొట్టారు.**

రమాపతిరావు కేవలం పరిశోధకుడు, సాహిత్య గ్రంథ రచయిత మాత్రమే కాదు. ఆయన కళాశాల విద్యార్థిగా వున్న రోజుల్లోనే కథా రచనకు, నవలా రచనకు శ్రీకారం చుట్టారు. 'మంజుశ్రీ' పేరుతో ఆయన రచించిన కథలు భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఇండియాటుడే మొదలైన అన్ని ప్రముఖ పత్రికల్లోను ప్రచురితమయ్యాయి. ఈ కథల్లో మానవ సంబంధాలలో సున్నితమైన అంశాలను, జీవితం పట్ల ప్రేమను, ఆప్యాయతను, అనురాగాన్ని ఆయన చిత్రించారు. ఆయన కథలు ఆరు సంపుటాలుగా ప్రచురించబడ్డాయి. రమాపతిరావు రచించిన మంచు కురిసిన రాత్రి, జారుడు మెట్లు, పరాజితులు మొదలైన పది నవలలు పాఠకుల అభిమానాన్ని సంపాదించుకొన్నాయి. ఆయన కథలు హిందీ,

తరువాయి 14వ పేజీలో

డాక్టర్ కాళిదాసు పురుషోత్తం



# పచ్చిబూతులుగా మారిన పవిత్ర బైబిల్ వాక్యాలు

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి శాసనసభలో తల్లుల ప్రస్తావన తెచ్చి అంత పరుషంగా మాట్లాడడానికి కారణం ఏమిటి? ముఖ్యమంత్రి స్థాయిలో సభలోనే కాదు, బయట అయినా కూడా తల్లులను ప్రస్తావించి విమర్శించడం పరువు తక్కువ విషయమని ఆయనకు తెలియకుండా పోలేదు. గదిలో, తన స్వంత మనుషుల వద్ద, ఆంతరంగిక సంభాషణలు జరిపేటప్పుడు బూతులు వాడడం చాలా మందికి అలవాటు. కానీ వాటిని ఏ రూపంలోనైనా సరే శాసనసభలో వాడడం వల్ల ఆయన ప్రతిష్ట ఒక్కసారిగా పాతాళానికి పడి పోయింది. ఆయన్ను అభిమానించే వారు కూడా ఏమిటీ దిగజారుడు అని అసహ్యించుకొనే పరిస్థితి ఏర్పడింది. ఇంత తప్పు ఎందుకు చేశాడు ముఖ్యమంత్రి? బైబిల్ వాక్యాలను తర్జుమా చేయడంలో జరిగిన పొరపాటు వల్లనే ఇంత అనర్థం జరిగిందని ఆయన సన్నిహితులు చెప్తున్నారు.



> **బైబిల్ వాక్యాలతో చంద్రబాబు పశ్చాత్తాప పడేటట్లు చేయాలన్నది సిఎం వ్యూహం. అయితే ఆవేశపూరితంగా వాటిని తెలుగులో చెప్పడానికి చేసిన ప్రయత్నంలో పొరపాటు జరిగిపోయింది.**

"Why Wasn't I born dead? Why didn't I die as I came from the mother's **womb**? (Chapter 3:11) (నేనెందుకు చనిపోయి పుట్టలేదు; నేనెందుకు అమ్మ కడుపులో నుంచి బయట పడగానే చనిపోలేదు)

"Why, then, did you deliver me from my mother's **womb**? Why didn't you let me die at birth? (Chapter 10:18) (నన్నెందుకు అమ్మ కడుపులో నుంచి బయట పడేశావు. పుట్టగానే చావడానికి నన్నెందుకు అనుమతించలేదు)

ఇవి రెండూ బైబిల్ వాక్యాలు. పాపాలు చేసిన వ్యక్తి తీవ్రమైన పశ్చాత్తాపంతో, భగవంతుడి ఎదుట తనను తాను శాపాలు పెట్టుకుంటూ, వేడుకునే సందర్భంలో పలికే పలుకులివి.

ఓబుళాపురం గని విషయంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు తనను జనం దృష్టిలో పల్చన చేస్తున్నాడని, తననొక అవినీతిపరుడిగా చిత్రీకరించి రాజకీయంగా దెబ్బ తీస్తున్నాడని ఆవేదన చెందుతున్నాడు ముఖ్యమంత్రి. చంద్రబాబు ఇంత కంటే పెద్ద తప్పులు ఎన్నో చేశాడన్నది ఆయన భావన. వాటన్నిటినీ వెల్లడించి, బైబిల్ వాక్యం వలే చేసిన తప్పులకు పశ్చాత్తాప పడేటట్లు చేయాలన్నది ముఖ్యమంత్రి రచించుకున్న వ్యూహం. అందుకోసం ఈ వాక్యాలను వ్రాసుకుని కూడా వచ్చారాయన. అయితే ఆవేశ పూరితంగా, తెలుగులో చెప్పడానికి చేసిన ప్రయత్నంలో పొరపాటు జరిగి, పవిత్ర వాక్యాలు కాస్తా, పచ్చి బూతులుగా బయటకు వచ్చాయి. ముఖ్యమంత్రి పట్ల ప్రజలలో ఏహ్యా భావం ధ్వనించే పరిస్థితి కల్పించాయి. తాను ఎంతో గాఢంగా నమ్మే బైబిల్ వాక్యాలే తన పాలిట శాపాలుగా మారడం ఏ విధి విచిత్రానికి సూచనో తెలియదు మరి.

బైబిల్‌లోనే తల్లికి సంబంధించిన మరొక పవిత్ర వాక్యం వుంది. "Anyone who dishonors ( Greek version reads Anyone who speaks disrespectfully of. Compare Matt 15:4; Mark 7:10.) father or **mother** must be put to death. (chapter 21:17) తండ్రి గురించి కానీ, తల్లి గురించి కానీ అగౌరవ సూచకంగా మాట్లాడిన వాడిని లేదా అగౌరవపరచిన వాడిని చంపి వేయవచ్చు. నిత్య బైబిల్ పఠనంలో ఈ వాక్యాలు చదివి వుంటే ముఖ్యమంత్రి ఆ మాటలు మాట్లాడి వుండేవాడు కాదేమో.

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు
వివరములకు
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190




# హృదయపూర్వక శుభాకాంక్షలు



మాకు అత్యంత సన్నిహితుడు
కార్యనిర్వాహకుడు, పరిపాలనాదక్షుడు
నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్ష స్థానాన్ని అధిరోహించి
మొదటి వసంతం పూర్తి చేసుకున్న
అనితరసాధ్యుడు
**శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి గారికి**
అభినందన సుమాంజలి.



గిలక బ్రహ్మయ్య యాదవ్
ఛైర్మన్,
గోకుల కృష్ణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ
సూళ్లూరుపేట.



పర్వా మోహన్‌కుమార్
హైదరాబాద్

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.